10 ANNIVERSARY Celebration

మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 39
పేజీలు : 3

మంగళవారం 25 ఆగస్టు, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook


# ఓయూకు మళ్లీ వస్తా..



## ఒక్క పోలీస్ ఉండొద్దు

## హాస్టల్ భవనాలను ప్రారంభించిన సీఎం

**టి మీడియా, ఆగస్టు 25 ,హైదరాబాద్:**

ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) తెలంగాణకు ప్రత్యామ్నాయ పదమని.. 4 కోట్ల తెలంగాణ వాసుల గళం ఉస్మానియా అని.. సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.. నిజాంకు వ్యతిరేకంగా పీవీ నరసింహారావు.. ఓయూ గడ్డమీద నుంచే ధిక్కారస్వరం వినిపించారన్నారు. పీవీ నరసింహారావు, మర్రి చెన్నారెడ్డి, జైపాల్ రెడ్డి, జార్జిరెడ్డి, గద్దర్‌లను తెలంగాణకు అందించిన విశ్వవిద్యాలయం ఓయూ అంటూ సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు.. తెలంగాణ సమాజానికి సమస్య వచ్చినా సంక్షోభం వచ్చినా చర్చ ఇక్కడే జరుగుతుంది.. తెలంగాణలో సమస్య ఏదైనా ఉద్యమం ఇక్కడే మొదలవుతుందన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఓయూలో కొత్త హాస్టల్ భవనాలను ప్రారంభించారు. గిరిజన విద్యార్థుల కోసం మరో రెండు హాస్టళ్లకు శంకుస్థాపన చేశారు. సీఎం రీసెర్చ్ ఫెలోషిప్ పథకాన్ని కూడా రేవంత్ రెడ్డి ప్రారంభించారు.. అనంతరం ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులనుద్దేశించి సీఎం ప్రసంగించారు. ఉస్మానియా యూనివర్సిటీ పోరాటం నేర్పిందని.. 4 కోట్ల తెలంగాణ వాసుల గళం ఉస్మానియా అన్నారు. జార్జిరెడ్డి, శ్రీకాంతాచారి, వేణుగోపాలరెడ్డి వంటివారు ఉద్యమంలో అమరులయ్యారంటూ పేర్కొన్నారు. అలాంటి ఓయూను కాలగర్భంలో కలిపేయాలని కుట్ర జరిగిందని.. ఓయూ అభివృద్ధికి మళ్లీ తాను సీఎం అయ్యాక బాటలు వేశానని సీఎం రేవంత్ అన్నారు. 108 ఏళ్ల యూనివర్శిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు.తాను మళ్లీ డిసెబంర్‌లో ఉస్మానియా యూనివర్సిటీకి వస్తానని.. అప్పుడు ఒక్క పోలీస్‌ను కూడా పెట్టకండి అంటూ సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఓయూ ఆర్ట్స్ కాలేజీ దగ్గరే సెక్యూరిటీ లేకుండా మీటింగ్ పెడతా.. అప్పుడు విద్యార్థులు నిరసన తెలిపినా నేను ఏమీ అనను అంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పే చిత్తశుద్ధి ఉందన్నారు.నేను మళ్లీ ఓయూకు వస్తా.. ఆర్ట్స్ కాలేజ్ ముందు మీటింగ్ పెడతా.. ఆరోజు ఒక్క పోలీస్ కూడా ఉండొద్దు.. ఎవరి అభిప్రాయం వాళ్లు చెప్పొచ్చు.. ఆరోజు ఒక్క పోలీస్ కూడా క్యాంపస్‌లో ఉండరు.. డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజ్ దగ్గర మీటింగ్ పెట్టండి.. అదేరోజు అక్కడికక్కడే జీవోలు ఇస్తా.. ఓయూకు ఏం కావాలన్నా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా" అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.





**సెంట్రల్ యూనివర్సిటీ వివాదంపై స్పందించిన రేవంత్ రెడ్డి**

సెంట్రల్ యూనివర్సిటీ వివాదంపై రేవంత్ రెడ్డి మరోసారి స్పందించారు.. సెంట్రల్ యూనివర్సిటీలో ఏనుగులు, సింహాలు ఉన్నాయని.. ఏఐ టెక్నాలజీతో వీడియో క్రియేట్ చేశారన్నారు.. ఏనుగులు, మానవ మృగాలు ఫామ్‌హౌస్‌లలో ఉన్నాయి.. ముందు వాటిని బంధించాలి అంటూ పేర్కొన్నారు.



**నా దగ్గర పంచడానికి భూములు లేవు..**

నా దగ్గర పంచడానికి భూములు లేవు.. ఖజానా లేదు.. అగ్రికల్చర్ సీలింగ్ యాక్ట్ పెట్టి గుంజుకోవడానికి భూములు లేవంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మిమ్మల్ని ధనవంతులను చేయడానికి నా దగ్గర ఏం లేవు.. మీకు ఇవ్వగలిగేది నాణ్యమైన విద్య మాత్రమే.. మీరు బాగా చదువుకోండి, ధనవంతులు అవ్వండి.. అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**హరీష్ రావుకు సీఎం కౌంటర్..**

సీఎం ఓయూకు వస్తున్నారని విద్యార్థులను అరెస్ట్ చేశారు..దమ్ముంటే గన్‌మెన్లు, పోలీసులు లేకుండా సీఎం ఓయూకు వెళ్లాలని సీఎంకు సవాల్ విసిరారు మాజీ మంత్రి హరీష్ రావు. ఇదే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఓయూలో మాట్లాడుతూ కౌంటర్ ఇచ్చారు.



# లంచం తీసుకుంటే దొరికిపోతారు





- **తెలంగాణలో దూకుడు పెంచిన ఏసీబీ**
- **భారీగా పర్సంటేజీల రూపంలో వసూళ్లు**
- **ఒక్కొక్కరి వద్ద వందల కోట్ల స్థిర, చరాస్తులు**

**టి మీడియా, ఆగస్టు 25,హైదరాబాద్ బ్యూరో:**

ప్రభుత్వ కార్యాలయాల్లో పెద్ద ఆఫీసర్? హోదా, లక్షల్లో జీతం. అయితేనేం కక్కుర్తి. ఇంకా ఇంకా సంపాదించాలన్న దురాశ. తరతరాలకు సరిపడా కూడబెట్టాలన్న చెడుబుద్ధి. ఇదీ రాష్ట్ర ప్రభుత్వంలోని కొందరు అధికారులు, సిబ్బంది తీరు. పనుల కోసం తమ వద్దకు వచ్చే వారిని లంచం కోసం జలగల్లా పీడిస్తున్నారు. అడిగినంత ఇవ్వకుంటే పనులు, బిల్లులు ఎక్కడికక్కడా ఆపేస్తున్నారు.ఇటీవల తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అరెస్టు చేసిన పలువురు లంచగొండి అధికారులు లంచాల సొమ్ముతో సంపాదించిన ఆస్తులు చూస్తే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. ఒక్కొక్కరి ఆస్తుల విలువ వందల కోట్లు ఉండడం అడ్డూ అదుపు లేని వారి అవినీతికి పరాకాష్టగా నిలుస్తోంది. పట్టుబడుతున్న వారు కొందరే ప్రభుత్వ శాఖల్లో తిష్ఠ వేసుకున్న అవినీతి అనకొండలు ఇంకా ఎందరో ఉన్నారు. ఈ నేపథ్యంలో అవినీతి అధికారులు, సిబ్బంది వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వరుస దాడులు చేయిస్తూ వారిని కటకటాల వెనక్కి పంపిస్తోంది.

**నిఘా ఉంచి వల వేసి**

ఇటీవల కాలంలో అవినీతి నిరోధక శాఖకు పట్టుబడుతున్న కొందరు ప్రభుత్వ అధికారుల ఆస్తులను చూస్తే వీరు వెలగబెడుతున్నది నిజంగా ప్రభుత్వ ఉద్యోగమా లేక కార్పొరేట్ కంపెనీలను నడుపుతున్నారా అనే సందేహం రాక మానదు. అంతలా ఉంటున్నాయి వీరి ఆస్తులు. లంచావతారులపై ఫిర్యాదుల ఆధారంగా నిఘా ఉంచుతున్న ఏసీబీ వారిని వలపన్ని పట్టుకుంటోంది.ఈ అక్రమార్కుల ఇళ్లల్లో సోదాలు జరిపి ఆదాయానికి మించి ఆస్తులు ఉంటే అరెస్టు చేసి జైలుకు పంపుతోంది. 2024లో ఏసీబీ 11 మంది అధికారులపై ఆదాయానికి మించి ఆస్తుల కేసులు నమోదు చేయగా వారి వద్ద గుర్తించిన అక్రమార్జన విలువ అక్షరాల వంద కోట్లు. అనధికారికంగా ఈ ఆస్తుల విలువ సుమారు

మిగతా 3లో..





**టి మీడియా, ఆగస్టు 25 , ఢిల్లీ బ్యూరో:**

# నవరాత్రులకు ముందే.. అమల్లోకి కొత్త జీఎస్టీ పన్ను శ్లాబులు

జీఎస్టీ సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జీఎస్టీలోని అత్యధిక పన్ను శ్లాబుల తొలగింపునకు ప్రతిపాదించింది. వస్తువులు, సేవల పన్ను విధానాన్ని సవరించాలన్న కేంద్రం ప్రతిపాదనలకు మంత్రుల బృందం ఇటీవలే అంగీకరించిన విషయం తెలిసిందే. ఈ కొత్త పన్ను రేట్లు నవరాత్రికి ముందే అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తాజా సమాచారం. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ సెప్టెంబర్ 22 నాటికి కొత్త జీవి?స్టీ పన్ను శ్లాబులను అమలు చేస్తుందని ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది.జీఎస్టీలో ప్రస్తుతం 5, 12, 18, 28 శాతం పన్ను స్లాబులున్నాయి. మార్కెట్‌లోని దాదాపు అన్ని వస్తూత్పత్తులపై ఈ స్లాబుల ప్రకారమే పరోక్ష పన్నులు పడుతున్నాయి. అయితే, 5, 18శాతం స్లాబ్‌లను మాత్రమే కొనసాగించాలని, 12, 28 స్లాబ్‌లను తొలగించాలని కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం ఉన్న నాలుగు స్లాబులను రెండింటి తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో ఏర్పాటైన మంత్రుల బృందం అనుమతినిచ్చింది. దీంతో 12, 28 శాతం స్లాబులను ఎత్తివేసి కేవలం 5, 18 శాతం స్లాబులు మాత్రమే ఉండనున్నాయి. ఈ స్లాబుల కుదింపుపై వచ్చే నెల అంటే సెప్టెంబర్ 3 నుంచి 4 వరకు రెండు రోజులపాటు జీఎస్టీ కౌన్సిల్ సమావేశం కాబోతున్నది. ఈ సమావేశం తర్వాత కొత్త రేట్ల అమలుపై నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్లు సదరు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# రాష్ట్రానికి 45 వేల టన్నుల యూరియా

- **కేంద్రంతో మాట్లాడిన మంత్రి అచ్చెన్నాయుడు**

**టి మీడియా, ఆగస్టు 25 ,అమరావతి బ్యూరో :**



రాష్ట్రానికి ఎరువుల అవసరాలపై కేంద్రంతో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. సెప్టెంబర్ మొదటి వారంలో 15 వేల టన్నుల యూరియా రానుందని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టంచేశారు. అదే విధంగా సెప్టెంబర్ రెండో వారంలో 30 వేల టన్నుల యూరియా వస్తుందని తెలిపారు. మొత్తంగా సెప్టెంబర్? నెలలో రాష్ట్రానికి 45 వేల టన్నుల యూరియా రానుంది. ఏపీకి 10,800 టన్నుల యూరియా ఒడిశా ధమ్రా పోర్టు నుంచి దిగుమతికి కేంద్రం జీవో ఇచ్చినట్లు వెల్లడించారు. కొరత ఉన్న జిల్లాలకు యూరియా పంపాలని మంత్రి అచ్చెన్న అధికారులకు ఆదేశించారు. దీంతో ఈ సీజన్?కి యూరియా ఇబ్బందులు తీరుతాయన్నారు. రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.రాష్ట్రంలో రైతులకు ఎరువుల కొరత ఉండదని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. 2025 ఖరీఫ్ కోసం 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల అంచనా వేశామని, ఇప్పటివరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని తెలిపారు. యూరియా, డీఏపీ, ఎంఓపీ, ఎస్ఎస్‌పీ, కాంప్లెక్స్ కలిపి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువుల కొరత రాకుండా 1.10 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ సిద్ధమని తెలిపారు. గోదావరి వరదలతో సమస్యలు తలెత్తినా, ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందని వివరించారు.కేంద్రం ఇప్పటివరకు 3.50 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, 1.30 లక్షల మెట్రిక్ టన్నులు చేరాయన్నారు. మరో 0.47 లక్షల మెట్రిక్ టన్నులు రాబోతున్నాయన్నారు. ఆగస్టు నెలలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 0.75 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరాయని, మిగిలిన 0.90 లక్షల మెట్రిక్ టన్నులు గంగవరం, కాకినాడ, విశాఖపట్నం, ఒడిశా పోర్టుల ద్వారా త్వరలో చేరనున్నాయని వెల్లడించారు.రైతులకు ఎరువులు పారదర్శకంగా, సమయానికి అందించేందుకుద్వారా పర్యవేక్షిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 6.48 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కోరారు. మధ్యవర్తులు అధిక ధరలకు అమ్మే

మిగతా 3లో..

# వినాయక మండపాలకు ఉచిత్ విద్యుత్

- **సర్కార్ కీలక నిర్ణయం**
- **విజయదశమి మండపాలకు సైతం**

**టి మీడియా, ఆగస్టు 25 ,అమరావతి బ్యూరో :**

రాష్ట్రంలో వినాయక చవితి సందడి మొదలైంది. బొజ్జ గణపయ్యను కొలువుదీర్చేందుకు మండపాలు సిద్ధమవుతున్నాయి. ఈసారి వినాయక చవితి పండుగను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా గణేష్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. వినాయక చవితి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో పందిళ్లకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు నిర్వాహకులు మంత్రి నారా లోకేశ్?ను కోరారు. దీనిపై స్పందించిన లోకేశ్, ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్?తో మాట్లాడారు.దుర్గా దేవి మండపాలకి సైతం ఉచిత విద్యుత్ : రాష్ట్రంలోని కోట్లాది గణేష్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా



ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేశ్ చేసిన వినతిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు ప్రత్యేకంగా జీ.ఓ విడుదలకు ఆదేశాలు జారీచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15వేల గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. గణేష్ ఉత్సవ పందిళ్లకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ. 25 కోట్లు ప్రభుత్వం భరించాల్సి ఉంది. అలాగే రాబోయే విజయదశమి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసి దుర్గా దేవి మండపాలకి కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**అనుమతులకు సింగిల్ విండో విధానం**

అలాగే మండపాల ఏర్పాటు వాటి అనుమతులకు నిర్వాహకులు ఇబ్బందిపడకుండా సింగిల్ విండో విధానాన్ని ప్రభుత్వం ఇప్పటికే అందుబాటులోకి తెచ్చింది. వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకుని ఎలాంటి ఫీజు చెల్లించకుండా నిరభ్యంతర పత్రం పొందే ఏర్పాటు చేసింది. దీంతో చాలా సులభంగా అనుమతులు వస్తున్నాయంటూ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**అందుబాటులో గణేష్ ఉత్సవ్ వెబ్‌సైట్**

వినాయక చవితి నగరాలు, పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా, చిన్నా పెద్దా అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకుంటారు. వాడవాడలా మండపాలు వేసి

# అపార్ట్‌మెంట్‌లో రేవ్ పార్టీ

ఏడుగురు నిందితుల అరెస్టు

- డ్రగ్స్ వినియోగించిన యువకులు

2లో..

# అపార్ట్‌మెంట్‌లో రేవ్ పార్టీ

- ఏడుగురు నిందితుల అరెస్టు
- డ్రగ్స్ వినియోగించిన యువకులు

**టి మీడియా, ఆగస్టు 25,హైదరాబాద్ బ్యూరో:**



హైదరాబాద్?లోని గచ్చిబౌలి పోలీస్? స్టేషన్? పరిధిలో రేవ్ పార్టీపై పోలీసులు దాడి చేసి ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశారు. కొండాపూర్‌లోని రాజేశ్వరి నిలయం అనే సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో రేవ్ పార్టీ నిర్వహిస్తున్నట్లు గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులతో పాటు ఈగల్ టీమ్ జాయింట్ ఆపరేషన్ నిర్వహించింది.ఈ దాడిలో నిందితుల నుంచి 20 గ్రాముల కొకైన్, 3 గ్రాముల ఎండీఎంఏ, 8 గ్రాముల డ్రగ్ పిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో తేజ, విక్రమ్, నీలిమ, చందన్, పురుషోత్తం రెడ్డి, భార్గవ్, రాహుల్ ఉన్నారు. వీరిలో తేజ, విక్రమ్ ఆంధ్రప్రదేశ్?లోని తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వారు కాగా నీలిమ, పురుషోత్తంరెడ్డి, భార్గవ్ హైదరాబాద్‌కు చెందినవారు. చందన్, రాహుల్ బెంగళూరుకు చెందినవారిగా మాదాపూర్? డీసీపీ వినీత్ తెలిపారు. వీరిద్దరూ కలిసి డ్రగ్స్ సరఫరా చేసినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.రాజమండ్రి డిప్యూటీ తహసీల్దార్ మణిదీప్ 2024లో గోవాలో రేవ్ పార్టీ నిర్వహించాడని దానికి తేజ, నీలిమ, విక్రమ్‌లను ఆయన ఆహ్వానించినట్లు డీసీపీ తెలిపారు. డ్రగ్స్? సప్లయర్? రాహుల్ ద్వారా మణిదీప్‌నకు తేజ, నీలిమ, విక్రమ్ పరిచయమయ్యారని తెలిపారు. తరచూ రాజమహేంద్రవరంలోని మణిదీప్‌నకు ఉన్న ఫాంహౌస్‌లో నిందితులు డ్రగ్స్ సేవించేవారని అన్నారు. మణిదీప్, తేజ, నీలిమ తరచూ డ్రగ్స్ సేవించినట్లు గుర్తించినట్లు తెలిపారు. మణిదీప్? ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతడిని పట్టుకునేందుకు ఈగల్ టీం రాజమహేంద్రవరం వెళ్లిందని డీసీపీ చెప్పారు.ఈగల్ టీం, గచ్చిబౌలి పోలీసులు విశ్వసనీయ సమాచారంతో కొండాపూర్?లోని రాజేశ్వరి నిలయం అనే సర్వీస్? అపార్ట్?మెంట్?లో ఆదివారం రాత్రి రైడ్ చేశారు. అరెస్టైన వారి నుంచి 20 గ్రాముల కొకైన్, 3 గ్రాముల ఎండీఎంఏ, 8 గ్రాముల డ్రగ్ పిల్స్‌ను సీజ్ చేయడం జరిగింది. నిందితులందరూ డ్రగ్స్ వినియోగదారులుగా ఉన్నారు. తేజ, విక్రమ్, నీలిమ, చందన్, పురుషోత్తం రెడ్డి, భార్గవ్, రాహుల్‌లు ఈ వ్యవహారంలో ఉన్నారు. మణిదీప్? రాజమండ్రికి చెందిన డిప్యూటీ తహసీల్దార్. గోవాలో రేవ్? పార్టీ లాంటివి ఆర్గనైజ్? చేస్తుంటాడు. మణిదీప్? తేజ, నీలిమను కూడా అక్కడకు తీసుకువెళ్లాడు. 2024 న్యూ ఇయర్?కు తీసుకువెళ్లి అక్కడ వీళ్లందరితో రేవ్ పార్టీ చేయడం జరిగింది. ఇతను డ్రగ్స్ అలవాటు చేయించాడు. మణిదీప్? ప్రస్తుతం పరారీలో ఉన్నాడు.

**దొరికితే అరెస్టు చేస్తాం" వినీత్, డీసీపీ మాదాపూర్**

అందరికీ పాజిటివ్?గా నిర్ధారణ, పట్టుబడిన నిందితులకు డ్రగ్ టెస్టు నిర్వహించగా అందిరికీ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. మల్నాడు రెస్టారెంట్స్ డ్రగ్స్ కేసులో కీలకంగా ఉన్న నిందితుడు విక్రమ్ రెడ్డి రేవ్? పార్టీ కోసం బెంగళూరు నుంచి డ్రగ్స్ తీసుకొచ్చినట్లు పోలీసులు గుర్తించారు.

**తరచూ డ్రగ్ పార్టీలు**

నిందితులు తేజ, విక్రమ్ రెడ్డి రాజమండ్రికి చెందినవారు కాగా తరచూ డ్రగ్ పార్టీలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. తొలుత బెంగళూరులో ఉన్న వీరు హైదరాబాద్‌కు మకాం మార్చి నగరంలో రేవ్ పార్టీలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు. వీరిలో విక్రమ్? రెడ్డి అనే నిందితుడికి మల్నాడు రెస్టారెంట్ డ్రగ్స్ కేసులో ప్రధాన సూత్రధారి సూర్యతో సంబంధాలున్నట్లు గుర్తించారు.

**మణిదీప్? ఫామ్‌హౌజ్‌లో రేవ్ పార్టీలు**

బెంగళూరులో ఉన్న డ్రగ్స్ సరఫరాదారుడు రాహుల్‌తో రాజమండ్రి డిప్యూటీ తహసీల్దార్ మణిదీప్‌కు సంబంధాలున్నట్లు గుర్తించిన ఈగల్? టీం పోలీసులు 2024 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గోవాలో మణిదీప్ రేవ్ పార్టీ నిర్వహించినట్లు గుర్తించారు. ఈ రేవ్ పార్టీకి తేజ, నీలిమలను డిప్యూటీ తహసీల్దార్ మణిదీపే ఆహ్వానించాడని పోలీసులు వెల్లడించారు. కేసులో పట్టుబడిన నిందితులంతా గతంలో బెంగళూరులో ఉన్న రాహుల్ నుంచి డ్రగ్స్ తెప్పించుకుని రాజమండ్రిలో మణిదీప్‌కు చెందిన ఓ ఫామ్‌హౌజ్‌లో రేవ్ పార్టీలు నిర్వహించినట్లుగా తేల్చారు.

**ఈగల్ నిఘా నుంచి తప్పించుకోలేరు**

ఈ పార్టీలో మణిదీప్ కూడా డ్రగ్స్ తీసుకున్నట్లు ఆధారాలు లభ్యమయ్యాయి. మణిదీప్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేస్తున్నారు. పోలీసులు మత్తుపదార్థాలు హైదరాబాద్? నగరానికి ఎటువైపు నుంచి వచ్చినా పసిగడుతున్నారు. యాంటీ నార్కొటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలోని ఈగల్? టీం దూకుడుగా దాడులు నిర్వహించి మత్తు పదార్థాలు తీసుకుంటున్న వారిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేస్తోంది

# జర్నలిస్టుల సంక్షేమంఐ జె యు)తో సాధ్యం

- సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి
- జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు

**టీ మీడియా, ఆగస్టు 25, మేడ్చల్ :**



జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ లిస్టు సంఘం (టి యు డబ్ల్యూ జె ) నిరంతరం పాటుపడుతుందని సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అన్నారు. సోమవారం సూరారంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం జరిగింది. కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం పటిష్టత కోసం సభ్యులు పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 5వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ సభ్యులుగా నమోదు చేయాలని సూచించారు. సంఘంలో సభ్యులైన వారి వివరాలు కార్మిక శాఖలో నమోదు చేయించబడతాయని తెలిపారు. తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఐక్యమత్యంతో ఉంటేనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై చొరవ చూపకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోతే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, సాయిబాబాలు మాట్లాడుతూ జిల్లా కమిటీ పిలుపుమేరకు కార్యవర్గ సభ్యులంతా సభ్యత నమోదులను చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలో సభ్యత్వ నమోదుకు బాధ్యులను వేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్రా చారి, దయాకర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారి శేషారెడ్డి, స్థానిక సభ్యులు గ్రంథాలు, రాజేందర్, కృష్ణ గౌడ్, శాంతన్, శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

- మాజీ సర్పంచ్ ల వినతిపత్రం

**టి మీడియా,ఆగష్టు 25, ఎండపల్లి**



గత ప్రభుత్వం లో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను వెంటనేసాంక్షన్, చేయాలనీ, మండల మాజీ సర్పంచ్ లు సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీడీవో ను కలిసి పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతిపత్రం అందజేశారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేష్ కుమార్ ను సన్మానించి, అనంతరం సర్పంచ్ పదవి కాలంలో చేసిన మన ఊరు మనబడి,కుల సంఘాల భవనాల నిర్మాణం,నూతన సిసి రోడ్ల నిర్మాణం,నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం పదవి కాలంలో చేసిన,గ్రామపంచాయతీకి సంబంధించిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు వీలైనంత త్వరితగా విడుదల అయ్యేవిధంగా సహకరించాలని ఎంపీడీఓ నరేష్ కుమార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి , కొత్తపేట మాజీ సర్పంచ్ కొమ్ము రాంబాబు , గుడిసెలపేట మాజీ సర్పంచ్ మెతుకు స్వరూప స్వామి పాల్గొన్నారు.



## ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, ఆగస్టు 25, మేడ్చల్ :**

సుభాష్ నగర్ 130 డివిజన్ లోని ఆయి మాత దేవాలయంలో నిర్వహించిన అమ్మవారి 610వ అవతరణ దినోత్సవం, దేవాలయ 22వ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయి మాత కృపాకటాక్షలు ప్రజలందరిపై ఉండాలని, అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, సీనియర్ నాయకులు రాజ్ కుమార్, గుబ్బల లక్ష్మి నారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షులు మంగీలాల్ జీ, ఉపాధ్యక్షులు అర్జున్ లాల్, సెక్రెటరీ ప్రేమ్ పవార్, ట్రెజరర్ భావర్ లాల్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్ సందర్శన

**టీ మీడియా, ఆగస్టు 25, మేడ్చల్ :**

సోమవారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా, మున్సిపల్ అధికారులు బౌరంపేట లోని డంపింగ్ యార్డ్ ను దర్శించారు,ఇంటి నుంచి సేకరించిన చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరుచేసి స్వచ్ఛ ఆటో ద్వారా డంపింగ్ యార్డ్ కి పంపించడం జరుగుతుంది అన్నారు, అక్కడ కు వచ్చిన తడి చెత్త పొడి చెత్త ను, వేరువేరు ప్రాసెస్ ద్వారా వేరు చేస్తారు తడి చెత్తను విండో కాంపోస్ట్ ద్వారా ఎరువు గా తయారు చేసి పొడి చెత్తను రీసైకిల్ చేసి సేల్ చేస్తారు అని అన్నారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ బి .లక్ష్మయ్య, రెవిన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది మహిళా గ్రూప్ మెంబర్స్ పాల్గొన్నారు.

## కమిషన్ డబ్బులు విడుదల చేయాలని వినతి

**ఈ మీడియా , ఆగస్టు 25చిన్నంబావి:**



రేషన్ డీలర్లకు పెండింగ్‌లో ఉన్న కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని సోమవారం నాడు తహసిల్దార్ శ్రీనివాస్‌కు వనపర్తి జిల్లా చిన్నంబావి మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేషన్ డీలర్లకు 5 నెలల నుండి కమీషన్ రావడంలేదని దీంతో ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శశిధర్, పుల్లారెడ్డి, మోహన్ గౌడ్, కురుమయ్య, వెంకటేష్ శెట్టి, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ కోచ్ కోర్సులో ఉత్తీర్ణత

- పట్టా పొందిన బైకని కొమురయ్య

**టి మీడియా,ఆగష్టు 25,ధర్మారం ప్రతినిధి :**




మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పని చేస్తున్నా బైకని కొమురయ్య స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బెంగుళూరు లో జరిగిన ఆరువారాల సర్టిఫికెట్కోచింగ్లో ఉత్తీర్ణత సాధించిపట్టా అందుకున్నాడు. ఈ సందర్భంగా కొమురయ్యను పాఠశాల, ప్రధానోపాధ్యాయులు, ఈరవేణి రాజ్ కుమార్, తోటిఉపాధ్యాయులు సోమవారం పాఠశాల ఆవరణలో అభినందిచారు.

# కమీషన్ డబ్బులు చెల్లించాలి

- 5న రేషన్ షాపులు బంద్

**వటి మీడియా,ఆగష్టు 25, వరంగల్ :**



రాష్ట్ర రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగష్టు వరకు 5నెలల కమీషన్ డబ్బులు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని వరంగల్ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం బాధ్యులు వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు వినతిపత్రం సమర్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన రూ.5,000 గౌరవ వేతనం, కమీషన్ పెంపును వెంటనే ప్రకటించాలని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో వచ్చేనెల 5వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క రోజు రేషన్ షాప్ లను బంద్ చేస్తున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రేషన్ డీలర్లుగా పనిచేస్తున్న మాకు ఏప్రిల్ నెల నుండి ఆగష్టు నెల వరకు 5 నెలల కమీషన్ డబ్బులు రాక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. సకాలంలో కమీషన్ డబ్బులు చెల్లించకపోతే వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండుగలను కూడా జరుపుకోలేని పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర కమీషన్, రాష్ట్ర కమీషన్ అని వేరు వేరుగా కాకుండా ఒకే కమీషన్ డీలర్లకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో కనీస గౌరవ వేతనం రూ. 5,000, కమీషన్ రూ.300 లకు పెంచి అందిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నెక్కొండ మండలం అధ్యక్షుడు వెంకటనారాయణ, గీసుకొండ అధ్యక్షుడు శంకర్రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు గజ్జి గోవర్ధన్, నారాయణరెడ్డి, మంద మహేందర్, నూనె శంకర్, కోరే కుమార్, సింగం కుమార్, మనోజ్ దత్తు తదితరులున్నారు.



## నాసిరకం ఎరువులపై ఆగ్రహం..

- కలెక్టరేట్ ముందు రైతుల నిరసన

**టి మీడియా,ఆగష్టు 25,నాగర్ కర్నూల్ :**

నాసిరకం ఎరువులు పంపిణీ చేశారని ఆగ్రహించిన రైతులు కలెక్టరేట్ ముందు నిరసన తెలిపారు. తమకు నకిలీ ఎరువులువిక్రయించిన దుకాణం యజమానిపై చర్యలు తీసుకోవాలని.. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలకపల్లి మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన కొందరు రైతులు జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని నాగార్జున ఫర్టిలైజర్ దుకాణంలో ఎరువుల బస్తాలు కొనుగోలు చేశారు. నాణ్యమైన డిఏపీ ఎరువు అని చెప్పి ఫర్టిలైజర్ దుకాణదారులు ధర కొంచెం కూడా తగ్గించలేదు. అయితే.. తమకు నాసిరకమైన ఎరువులను అంటగట్టారని రైతులు ఆలస్యంగా గుర్తించారు.ఆ ఎరువుల బస్తాను పొలం వద్దకు తీసుకువెళ్లి విప్పదీసి చూడగా నాసిరకం ఎరువు ఉండడం గమనించారు. దాంతో, ఆగ్రహించిన రైతులు ఆ బస్తాలను కలెక్టరేట్‌కు తీసుకొచ్చి నిరసన తెలిపారు. సదరు దుకాణంపై ఈమధ్యే ఇలాంటి కేసు నమోదైంది. రైతులకు యూరియా బస్తాల పేరుతో పాత స్టాక్ ఎరువులను అంటగట్టినట్టినందుకు నాగార్జున ఫర్టిలైజర్ దుకాణదారులకు అధికారులు షోకాజ్ నోటీసులను జారీ చేశారు. అధికారులకు వివరణ ఇవ్వకముందే మరోసారి రైతులను మోసం చేశాడు దుకాణం యజమాని. అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ విషయమై స్థానిక వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, అందుకే కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపామని బాధిత రైతులు వెల్లడించారు.



## కూరగాయల మార్కెట్లో టెండర్లు

- నిలిపివేయాలని కలెక్టర్‌కు వినతి

**వటి మీడియా,ఆగష్టు 25,వరంగల్:**

వినాయక చవితి పండుగ నేపథ్యంలో వరంగల్ కూరగాయల మార్కెట్లో అక్రమంగా నిర్వహిస్తున్న టెండర్‌ను నిలిపివేయాలని కోరుతూ వరంగల్ కూరగాయల మార్కెట్ హోల్‌సేల్స్, రిటైల్ వ్యాపారుల సంఘం సభ్యులు సోమవారం వరంగల్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. వినాయక చవితి రోజు ఒకే వ్యక్తి మార్కెట్ లోని అన్ని కేంద్రాల ద్వారా విక్రయాలు కొనసాగించేందుకు టెండర్ ప్రక్రియ కొనసాగించడం అన్యాయమన్నారు.లక్షల్లో టెండర్ సొంతం చేసుకున్న వ్యక్తి తిరిగి ఆ డబ్బును సంపాదించేందుకు వినియోగదారులపై అధిక భారం వేస్తారని తెలిపారు. ఇలాంటి టెండర్లకు చట్టబద్ధత లేదని, నాటి కలెక్టర్ టెండర్ నిర్వహించద్దని ఆదేశాలు జారీ చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అధికారులు స్పందించి టెండర్ ప్రక్రియను నిలిపివేసి వినియోగదారులపై అధిక భారం పడకుండా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. వినత్ పత్రం ఇచ్చిన వారిలో కమిటీ అధ్యక్షుడు బిట్ల కృష్ణ తదితరులు ఉన్నారు.

## సింగరేణి సంత ఆదాయంపై వివాదం

- పంచాయతీ వాటా చెల్లించనందుకు గ్రామస్థుల ఆవేదన

**టీ మీడియా,ఆగస్టు25, సింగరేణి (కారేపల్లి):**



సింగరేణి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రతి సంవత్సరం నిర్వహించే సంత వేలంపాటపై వివాదం రేగింది. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ వేలంపాటల ద్వారా లక్షల్లో ఆదాయం వస్తున్నా, చట్టప్రకారం 15 శాతం గ్రామపంచాయతీకి జమ చేయాల్సిన నిధులు గత కొంతకాలంగా చెల్లించలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పంచాయతీకి రావలసిన వాటా అందకపోవడంతో గ్రామ అభివృద్ధి పనులు అడ్డంకులు ఎదుర్కొంటున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంత డబ్బు ఎవరి సొత్తు కాదు%ౌ% అది గ్రామానికే చెందుతుంది. చట్టప్రకారం పంచాయతీకి వాటా తప్పనిసరిగా చెల్లించాలి అని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి గ్రామపంచాయతీ అధికారులు దేవాదాయ శాఖకు నోటీసులు జారీ చేసి మూడు రోజులలోగా వివరణ ఇవ్వాలని కోరారు. ఈరోజు సంత వేలంపాట ప్రాంగణంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నెహ్రూ, ఎం పి ఓ రవీంద్ర ప్రసాద్‌తో కలిసి ఎండోమెంట్ అధికారులను ప్రశ్నించారు. దీనికి స్పందించిన దేవాదాయ శాఖ అధికారులు ఇకపై పంచాయతీకి వాటా చెల్లిస్తామని, గత సంవత్సరాల బకాయిలను కూడా జమ చేయడానికి పై అధికారులకు నివేదిక పంపించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు మాత్రం అధికారుల హామీలకే పరిమితం కాకుండా, వెంటనే స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**టీ మీడియా, ఆగస్టు 25, మేడ్చల్:**

దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యమైంది పోలీసులు తెలిపిన ప్రకారం చర్చి గాగిలాపూర్ లోని సర్వే నంబర్ 225 ఉన్నటువంటి పొలంలోని పక్కన ఉన్న షెడ్ వద్ద సోమవారం ఉదయం సుమారు 6 సమయంలో గుర్తుతెలియని ఆడ మృతదేహం ఉందని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు మృతి చెందిన వ్యక్తి ఒక ఆడ వ్యక్తి సుమారు 45 సంవత్సరాలు, మహిళ గ్రీన్ కలర్ జాకెట్ , ఆరెంజ్ కలర్ చీర ధరించింది ఉందని. అదేవిధంగా ఆ మహిళ రెండు కాళ్లకు మోకాళ్ళకు కిందగా రెండు చెట్టు బొమ్మలు టాటూగా ఉన్నాయి. మహిళ ఎత్తు 5 అడుగుల నాలుగు అంగుళాలు, రంగు చామన చాయ ఉన్నట్లు తెలిపారు మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ కి తరలించారు మృతురాలి సంబంధించిన బంధువులు ఎవరైనా ఉంటే 8712568303,8712663279.

## గణేష్ మండపాల నిర్వాహకులకు సదస్సు

**టి మీడియా,ఆగష్టు 25,వెల్గటూర్:**



జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం ధర్మపురి సీఐ రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి ఎండపల్లి,వెల్గటూర్ గణేష్ మండపాల నిర్వాహకులకు స్థానిక పోలీస్ స్టేషన్ లో అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేసారు.ఈ సందర్బంగా ధర్మపురి సిఐ రామ్ నరసింహారెడ్డి మాట్లాడుతూ.గణేష్ మండపాల నిర్వహకులు సరైన జాగ్రత్తలు పాటించి గణేష్ ఉత్సవాలని ఆనందంగా కుటుంబ సభ్యలతో బంధు మిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని,గణేష్ మండపాలకు ఏర్పాటు చేసే విద్యుత్ తీగల పట్ల సరైన జాగ్రత్తలు పాటించి గణేష్ నిమర్జనం రోజు ఎలాంటి గొడవలు కాకుండా ఆహ్లాదకర వాతావరణంలో గణేష్ పండగ జరుపుకోవాలని సూచించారు.తదానంతరం స్థానిక ఎస్సై ఆర్ ఉమసాగర్ మాట్లాడుతూ. మండపాల పట్ల తగు జాగ్రతలు తీసుకొని భక్తి శ్రద్ధలతో వేడుకలు జరుపుకోవాలని ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల గణేష్ మండపాల నిర్వాహకులు, పాల్గొన్నారు.

# 45 ఏళ్ల చరిత్ర కలిగిన గణనాథులు

- కోరుట్లలో ఆకర్షణీయంగా ప్రతిమలు
- 1000 మందికి ఉపాధి

**టి మీడియా, ఆగస్టు 25,జగిత్యాల :**



వినాయక ప్రతిమల తయారీకి కేంద్ర బిందువుగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం ప్రసిద్ధి చెందింది. దాదారు 45 సంవత్సరాల కిందట మట్టితో చిన్నచిన్న ప్రతిమలను తయారు చేసి అమ్మేవారు. తరువాత ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో ప్రారంభించారు. కోరుట్ల పట్టణంలోని మెట్‌పల్లిరోడ్‌లో రహదారికి ఇరువైపులా ఖాళీ స్థలాలను తయారీదారులు అద్దెకు తీసుకుని రేకుల షెడ్లను ఏర్పాటు చేసుకున్నారు. కళాకారులు, కూలీలతో సంవత్సరమంతా ప్రతిమలను తయారీ చేయిస్తారు. తరువాత వాటికి ఆకర్షణీయమైన రంగులద్ది వినాయక చవితి నాటికి సిద్ధంగా ఉంచుతారు.

**రాష్ట్ర స్థాయిలో గుర్తింపు**

గణపతి విగ్రహాల తయారీతో కోరుట్ల పట్టణం రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది. రాజస్థాన్ నుంచి ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఆంధ్రప్రదేశ్ నుంచి కొబ్బరి పీచును తెప్పించి ఉపయోగిస్తుంటారు. ప్రతిమ పటిష్ఠంగా ఉండేందుకు అడుగు భాగంలో ఇనుప స్టాండ్‌ను ఉంచి స్థానికంగా లభించే రంగులతో ముస్తాబు చేస్తుంటారు. విజయవాడ, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి పట్టు పంచెలు, రంగురంగుల వస్త్రాలు, కండువాలను, మెరుపును తెప్పించి అలంకరిస్తారు.

**దాదాపు 1000 మందికి ఉపాధి :**

కోరుట్ల పట్టణంలో దాదాపు 30 తయారీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 20 అడుగుల ఎత్తు వరకు 20,000 పైగా ప్రతిమలను తయారు చేస్తుంటారు. ప్రతిమ సైజును బట్టి రూ.వేలల్లో ధరలు ఉంటాయి. భారీ గణపతి ప్రతిమలను అత్యధికంగా రూ.లక్షలకుపైగా వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు. వీటిని ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, మెదక్, రంగారెడ్డి, నల్గొండ, గుంటూరు, విజయవాడ, నెల్లూరు, అనంతపూర్, మహారాష్ట్ర, బెంగుళూర్ నుంచి ఆర్డర్లు వస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా దాదాపు 1000 మంది ఉపాధి పొందుతున్నారు.

**తగ్గిన వ్యాపారం**

తమ నాన్న గంగాధర్ 40 సంవత్సరాల క్రితం నుంచి వినాయక విగ్రహాలను తయారు చేయడం ప్రారంభించారని తయారీదారు నవీన్ తెలిపారు. ప్రస్తుతం తయారీకి ఉపయోగించే ముడిసరుకు, కూలీల ధరలు, స్థలం అద్దె పెరిగిపోవడంతో ఖర్చు అధికమవుతుందని అన్నారు. తయారీ కేంద్రాలు అత్యధికంగా నెలకొల్పడం, ఊరూరా దుకాణాలు తెరవడంతో వ్యాపారం తగ్గిందని పేర్కొన్నారు.

**8 వందల మందికి ఉపాధి**

తెలంగాణలో గణేశ్ విగ్రహాల తయారీకి కేరాఫ్ ధూల్?పేట. ఇక్కడ ప్రతి సంవత్సరం సుమారు రూ.50 కోట్ల వ్యాపారం సాగుతోంది. 5 అంగుళాల నుంచి 20 అడుగుల గణపతి విగ్రహాల తయారీ, విక్రయాలు ఇక్కడ సాగుతుంటాయి. గృహిణులు సైతం చిన్న విగ్రహాలను ఇళ్ల ముందు పెట్టుకుని అమ్ముతుంటారు. వీరితో పాటు కళాకారులు, సాఫ్ట్ పేపర్ వర్క్, రంగులు వేయడం తదితరాలతో పరోక్షంగా, ప్రత్యక్షంగా 8 వందల మందికి ఉపాధి లభిస్తుంది.

## వినాయక మండపాలకు
# ఉచిత్ విద్యుత్

(మొదటిపేజీ తరువాయి..)


లంబోధరుడి ప్రతిమలు ఏర్పాటు చేసి వైభవంగా నవరాత్రులు నిర్వహిస్తారు. అయితే మండపాలు వేసే క్రమంలో పోలీసుల అనుమతి కోసం కమిటీ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. పోలీసులు, ఇతర అధికారుల చుట్టూ రోజుల తరబడి తిరుగుతూ ఉండాల్సి వస్తుంది. ఈ సమస్యకు పరిష్కారంగా కూటమి సర్కార్ మండపాల అనుమతి కోసం గణేష్ ఉత్సవ్ వెబ్‌సైట్‌ని అందుబాటులోకి తెచ్చింది. ఈవెబ్‌సైట్లోకి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి.

**ఈ విధంగా అప్లై చేసుకోవాలి**

దరఖాస్తుదారుని పేరు, ఫోన్ నంబర్, ఈ-మెయిల్, అడ్రస్, అసోసియేషన్ లేదా కమిటీ పేరును ఎంటర్ చేయాలి. వినాయక మండపం స్థలం, విగ్రహం ఎత్తు, అలాగే మండపం ఎత్తును తెలపాలి. ఏ సబ్ డివిజన్, ఏ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తుందో పొందుపర్చాలి. ఉత్సవ కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు వెల్లడించాలి. గణేష్ నిమజ్జనం తేదీ, సమయం, వాహనం వివరాలు పూర్తి చేసి అప్లికేషన్?ను సమర్పించాలి. తర్వాత పోలీసులు వచ్చి ప్రాంగణాన్ని పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారు.

**మండపంలో నిబంధనల జాబితా**

గణేశ్ ఉత్సవ్? అప్లికేషన్? స్టేటస్?లోకి వెళ్లి ఫోన్? నంబరుతో లాగిన్ అవ్వాలి. ఆ తర్వాత ఎన్‌ఓసీ, పాటించాల్సిన నిబంధనలతో కూడిన క్యూఆర్ కోడ్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆ కోడ్?ను ప్రింట్ తీసి లామినేషన్ చేయించి మండపంలో ఉంచాలి. తనిఖీకి చేసేందుకు వచ్చే అధికారులు వీటిని పరిశీలిస్తారు.



# లంచం తీసుకుంటే దొరికిపోతారు

(మొదటిపేజీ తరువాయి..)

వెయ్యి కోట్ల రూపాయల వరకు ఉంటుందని ఏసీబీ అధికారుల అంచనా. ఈ ఏడాది ఇప్పటి వరకు నమోదైన ఆరు కేసులలో గుర్తించిన సొత్తు అనధికారికంగా రూ. 500 కోట్ల వరకు ఉంటుందని భావిస్తున్నారు.

**ఆస్తులను గుర్తించి సీజ్**

గత కొంతకాలంగా ఏసీబీ దూకుడుగా అవినీతి తిమింగలాలపై కొరడా ఝుళిపిస్తోంది. దాడి చేసి పట్టుకునే ట్రాప్ కేసులతో పాటు అడ్డగోలుగా అక్రమార్జన చేస్తున్న వారిపై నిఘా పెట్టి ఆదాయానికి మించి ఆస్తులు ఉంటే కేసులు నమోదు చేస్తోంది. గత ఏడాది 129 ట్రాప్ కేసులు, 11 ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు నమోదు చేశారు. ట్రాప్ కేసులలో బాధితుల నుంచి లంచావతారాలు తీసుకుంటున్న సొమ్మును మాత్రమే పట్టుకుంటున్నారు. గత ఏడాది ఈ విధంగా రూ. 82 లక్షల 78 వేలను పట్టుకున్నారు.విశ్రాంత ఈఎన్సీ మురళీధర్‌రావుపై ఆదాయానికి మించి ఆస్తుల కేసు నమోదు చేసిన ఏసీబీ ఆయన నివాసంతో పాటు బంధువులు, కుటుంబసభ్యుల నివాసాలు సహా మొత్తం 11 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు చేసింది. ఆయనకు ఆదాయానికి మించిన ఆస్తులు భారీగా ఉన్నట్లు గుర్తించింది. కొండాపూర్‌లో విల్లా, బంజారాహిల్స్, యూసుఫ్‌గూడ, బేగంపేట, కోకాపేట్‌లో ఫ్లాట్?లు, హైదరాబాద్‌లో వాణిజ్య భవనం, జహీరాబాద్‌లో సోలార్ పవర్ ప్రాజెక్టు, వరంగల్‌లో 11 ఎకరాల వ్యవసాయ భూమి, హైదరాబాద్‌లో నాలుగు ఇంటి ఖాళీ స్థలాలు, మోకిలాలో 6500 చదరపు గజాల ఖాళీ స్థలం, ఖరీదైన బెంజ్ కారు ఏసీబీ అధికారుల దాడుల్లో బయటపడ్డాయి. వీటి విలువ మార్కెట్ రేటు ప్రకారం దాదాపు రూ.150 కోట్లకు పైగా ఉంటుందని ఏసీబీ అంచనా వేస్తోంది.అవినీతి చేసిన వారిని పట్టుకుంటున్నారు. 6 నెలలు జైలుకు వెళ్లి బెయిల్?పై వస్తున్నారు. ఎమ్మెల్యేల ప్రభావంతో బయటకు వస్తున్నారు. దుబాయ్?లో ఇలాంటివి చేస్తే ఉద్యోగం తొలగిస్తారు. అవసరమైతే ఉరిశిక్ష వరకు కేసు వెళ్తుంది" -దేవేందర్, యూత్? ఫర్? యాంటీ కరప్షన్ అధ్యక్షుడు

**నీటి పారుదల శాఖలోనే**

కాళేశ్వరం మాజీ ఈఎన్సీ హరిరామ్‌పై కూడా ఏసీబీ ఆదాయానికి మించిన ఆస్తుల కేసును నమోదు చేసింది. దాడుల్లో ఆయన ఆస్తుల విలువ మార్కెట్ రేటు ప్రకారం రూ. 130 కోట్ల రూపాయల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఏసీబీకి పట్టుబడ్డ నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీధర్ ఆస్తులను ప్రకటించినప్పటికీ వాటి విలువను ఇంకా లెక్కించాల్సి ఉంది. ప్రాథమిక అంచనాల ప్రకారం ఆయన ఆస్తుల విలువ హరిరామ్ ఆస్తులను మించి ఉంటుందని, అది సుమారు 150 కోట్ల రూపాయల వరకు ఉండవచ్చని ఏసీబీ భావిస్తోంది.ఉన్నతాధికారుల అవినీతి, అక్రమాలు : వరంగల్‌లో రవాణ శాఖ డిప్యూటీ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్?పై ఆదాయానికి మించి ఆస్తుల కేసు నమోదు చేయగా అధికారికంగానే రూ. 4 కోట్ల 4 లక్షల 78వేల 767 విలువైన ఆస్తులను గుర్తించారు. మార్కెట్ లెక్కల ప్రకారం వీటి విలువ సుమారు రూ.50 కోట్ల వరకు ఉంటుంది. ఈ మూడు కేసుల్లో దాదాపు రూ. 330 కోట్ల విలువైన ఆస్తులు బయటపడ్డాయి. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో వందల కోట్లు బయట పడుతుండడం ఉన్నతాధికారుల అవినీతి, అక్రమాల స్థాయికి అద్దం పడుతోంది.


**వివరాలు గోప్యంగా ఉంచుతాం**

అవినీతి నిరోధక శాఖ అటు లంచగొండి అధికారులతో పాటు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్న వారి గురించి సమాచారం అందగానే తమ పని ప్రారంభిస్తోంది. వారిపై అన్ని స్థాయిల్లో నిఘా ఉంచుతోంది. అదును కోసం వేచి చూసి దాడులు నిర్వహిస్తోంది. వారిని పట్టుకుని కటకటాల వెనక్కి పంపిస్తోంది. ఇక ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో విశ్రాంత ప్రభుత్వ అధికారులైనా సరే ఏకకాలంలో దాడులు నిర్వహించి సోదాలు జరిపి లెక్క తేలుస్తోంది.సమాచారం రావడమే ఆలస్యం అంతా సిద్ధం చేసుకున్న తర్వాత దాడి నిర్వహించి పట్టుకుంటోంది. మరోవైపు లంచం అడిగిన వారి గురించి సమాచారం ఇవ్వాలని ఏసీబీ అధికారులు కూడా ప్రచారం కూడా చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులు, బస్టాండ్లలో పాటు జనసమ్మర్ధ ప్రాంతాల్లో గోడ పత్రికలు అతికిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరు లంచం అడిగినా బాధితులు ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064, వాట్సప్ నెంబర్ 9440446106కు సమాచారం అందించాలని ఏసీబీ అధికారులు సూచిస్తున్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇస్తున్నారు.మొత్తం మీద గతంలో ఎప్పుడూ లేని విధంగా ఇటీవల కాలంలో ఏసీబీ చూపిస్తున్న దూకుడుతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయి. ఏసీబీ సిబ్బంది ఇదే జోరు కొనసాగించాలని, లంచాలకు మరిగిన ప్రభుత్వ అవినీతి అధికారులు, సిబ్బందిని ఇలాగే కటకటాల్లోకి నెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# కమీషన్ డబ్బులు చెల్లించాలి

- 5న రేషన్ షాపులు బంద్

**వటి మీడియా,ఆగష్టు 25, వరంగల్ :**



రాష్ట్ర రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగష్టు వరకు 5నెలల కమీషన్ డబ్బులు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వరంగల్ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం బాధ్యులు వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు వినతిపత్రం సమర్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన రూ.5,000 గౌరవ వేతనం, కమీషన్ పెంపును వెంటనే ప్రకటించాలని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో వచ్చేనెల 5వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క రోజు రేషన్ షాప్ లను బంద్ చేస్తున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రేషన్ డీలర్లుగా పనిచేస్తున్న మాకు ఏప్రిల్ నెల నుండి ఆగష్టు నెల వరకు 5 నెలల కమీషన్ డబ్బులు రాక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. సకాలంలో కమీషన్ డబ్బులు చెల్లించకపోతే వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండుగలను కూడా జరుపుకోలేని పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర కమీషన్, రాష్ట్ర కమీషన్ అని వేరు వేరుగా కాకుండా ఒకే కమీషన్ డీలర్లకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో కనీస గౌరవ వేతనం రూ. 5,000, కమీషన్ రూ.300 లకు పెంచి అందిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నెక్కొండ మండలం అధ్యక్షుడు వెంకటనారాయణ, గీసుకొండ అధ్యక్షుడు శంకర్రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు గజ్జి గోవర్ధన్, నారాయణరెడ్డి, మంద మహేందర్, నూనె శంకర్, కోరే కుమార్, సింగం కుమార్, మనోజ్ దత్తు తదితరులున్నారు.

# 15 రోజుల్లో కోదండరామ్‌కు మళ్లీ ఎమ్మెల్సీ

- సీఎం రేవంత్ రెడ్డి

**టి మీడియా, ఆగస్టు 25 ,హైదరాబాద్:**



ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులేనన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి సైతం ఈ యూనివర్సిటీ విద్యార్థినేని పేర్కొన్నారు. తెలంగాణ నలుమూలల్లో ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే తెలిపారు. చదువుతోపాటు పోరాటాన్ని సైతం నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని అభివర్ణించారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీనే అని వివరించారు.మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు.సోమవారం సీఎం రేవంత్ రెడ్డి.. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీకి విచ్చే శారు. ఈ సందర్భంగా ఆయన పలు భవనాలను ప్రారంభించారు. అలాగే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

వారి ఎమ్మెల్సీలు రద్దు చేసిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలు ప్రొ. కోదండరామ్,అమీర్ అలీఖాన్ సభ్యత్వాన్ని సుప్రీంకోర్టు ఇటీవల రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వీరిద్దరిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించారు. అయితే వీరి నియామకాలపై బీఆర్ఎస్ నేత దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలుగా వీరిద్దరి నియామకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ నేపథ్యంలో మరో 15 రోజుల్లో ప్రొ. కోదండరామ్‌ను ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# అరుణ ఫోన్లలో అసలు గుట్టు

- ఆడియో, వీడియో రికార్డులు, వందల ఫొటోలు

**టి మీడియా, ఆగస్టు 25 ,నెల్లూరు :**



లేడీ డాన్ అరుణకు అండగా నిలిచిన పెద్ద మనుషుల ఎవరనేదానిపై పోలీసులు దృష్టిసారించారు. ఆమె ఫోన్‌లోనే అసలు గుట్టు దాగి ఉంటుందని అనుమానిస్తున్నారు. చరవాణిలో చిక్కిన రహస్యాలను వెలికితీసేందుకు కోర్టును అనుమతి కోరనున్నారు. దీంతో అరుణపై కరుణ చూపిన వారిలో ఆందోళన మొదలైంది.

**మొబైల్ ఫోన్లలో ఫొటోలు, వీడియోలు**

నెల్లూరుకు చెందిన లేడీ డాన్ అరుణ నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న ఫోన్లలో కొంతమంది ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధుల ఆడియో, వీడియో రికార్డులతో పాటు వందలకొద్దీ ఫొటోలు ఉండి ఉంటాయని పోలీసులు భావిస్తున్నారు. ప్రధానంగా వైఎస్సార్సీపీ హయాంలో నెల్లూరు జిల్లాలో పనిచేసిన ఓ ఐపీఎస్ అధికారితో ఉన్న ఫొటోలు, వీడియోలు ఆ ఫోన్లో ఉన్నట్లు అనుమానిస్తున్నారు.కస్టడీకి తీసుకున్నప్పుడు ఆమెతోనే ఈ ఫోన్‌లను తెరిపించి వాటిలోని సమాచారాన్ని వెలికితీయాలని నిర్ణయించారు. అరుణను అరెస్టు చేసినప్పుడు ఆమె వద్ద నుంచి 2 ఖరీదైన మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కోర్టు అనుమతి తీసుకుని వాటిని తెరిపించాలని పోలీసులు నిర్ణయించారు. దీంతో ఆమెతో సన్నిహిత సంబంధాలు కొనసాగించినవారిలో ఆందోళన మొదలైంది. వాటిలో ఎవరెవరి ఫొటోలు, వీడియోలు, ఆడియోలు ఉన్నాయి? ఎవరి గుట్టు బయటపడుతుందనేవి చర్చనీయాంశంగా మారాయి.

**తియ్యని మాటలతో ఉచ్చులోకి**

అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతస్థాయి వ్యక్తులతో ఫోన్‌లలో మాట్లాడినప్పుడు వాయిస్ రికార్డు చేయటం, వారితో సన్నిహితంగా ఉన్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీసుకోవటం అరుణకు అలవాటు. తియ్యని మాటలతో వారిని ఉచ్చులోకి దించటం తర్వాత అనుకున్న పనులు చేయించుకోవటం ఆమె అనుసరించిన నేరవిధానం. తనకు అనుకూలించకపోతే వారితో సన్నిహితంగా ఉన్నప్పుడు, వివిధ ప్రదేశాలకు ట్రిప్పులకు వెళ్లినప్పుడు తీసిన వీడియోలు, ఫొటోలను చూపి బెదిరించేది. అప్పటికీ దారికి రాకపోతే వాటిని చూపి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేది. ఓ అదనపు ఎస్పీ, ఓ జైలు అధికారిపైనా ఇలాగే ఫిర్యాదులు చేసింది.

**ఓ విద్యాసంస్థ ప్రిన్సిపల్‌తో**

అరుణకు ఎవరు వెన్నుదన్నుగా నిలిచారు? ఆమె ఎవరెవర్ని బెదిరించింది? వంటి అంశాల గుట్టు తేల్చేందుకు పోలీసులు ఆమెకు సంబంధించిన రెండేళ్ల కాల్ డీటెయిల్ రికార్డులు తెప్పించి విశ్లేషించారు. కొంతమంది రౌడీషీటర్లు, కొందరు ప్రభుత్వాధికారులు, పలువురు పోలీసులతో ఆమె తరచూ ఫోన్? కాల్స్ మాట్లాడినట్లు తేలింది. ప్రధానంగా గూడూరు సమీపంలోని ఓ విద్యాసంస్థ ప్రిన్సిపల్‌తో ఎక్కువగా కాంటాక్ట్‌లో ఉన్నట్లు వెల్లడైంది. అలానే ఈయన నుంచి అరుణకు తరచూ డబ్బులు వచ్చేవని దర్యాప్తులో గుర్తించారు.అరుణ ప్రియుడు కరడుగట్టిన నేరగాడు అవిలేలి శ్రీకాంత్‌కు పెరోల్ మంజూరు విషయంలోనూ ఆ ప్రిన్సిపలే పలువురు ప్రజాప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలు ఇప్పించినట్లు పోలీసులు నిగ్గు తేల్చారు. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అరుణకు వివిధ ప్రాంతాల నుంచి ఖరీదైన బహుమతులు అందేవి. వాటిని ఎవరు పంపించారో ఆరా తీస్తున్నారుగ

# రాష్ట్రానికి 45 వేల టన్నుల యూరియా

(మొదటిపేజీ తరువాయి..)

ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నల్లబియ్యం, అరటి, చెరకు వంటి ప్రత్యేక పంటలకు ఎరువుల సరఫరా కోసం ప్రత్యేకంగా పర్యవేక్షణ జరుగుతోందన్నారు.యూరియా అందుబాటులో ఉంది: మంత్రి నారా లోకేశ్? ఆదేశాలు మేరకు మంగళగిరి నియోజకవర్గ రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారులు చెప్పారు. నియోజకవర్గానికి సరిపోయే ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచామని వ్యవసాయ అధికారిని శైలజా వెల్లడించారు. ఆదివారం రాత్రి నాలుగు లారీలు మేర యూరియా వచ్చిందని, వాటిని రైతులకు అందిస్తున్నామని మంగళగిరి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవాది కిరణ్ చంద్ చెప్పారు.యూరియా అందుబాటులో లేదనే ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని ఆయన సూచించారు. యూరియా అందుబాటులో లేదని మీడియా కథనాలు వల్ల రైతులు ఆందోళన చెంది తమకు కావలసిన దానికంటే అధికంగా కొనుగోలు చేస్తున్నారని కిరణ్ తెలిపారు. మంగళగిరి నియోజకవర్గానికి మరో వారం రోజుల్లో ఐదు లారీల యూరియా వస్తుందని, రబీ పంటకు కావలసిన ఎరువులు కూడా తమ వద్ద నిలువ ఉన్నాయని మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చెప్పారు.


**FORMET FOR INFORMATION BY DIJITEL NEWS PAPER PUBLISHEERS UNDER -RULE-18**

NME TITLE: T-MEDIA

Language : TELUGU

WEBSITE URL: tmedia.net.in epaper

SOCIAL MEDIA ACCOUNTS:yutube,FACE BOOK, INISTRAGRAM, X

NAME ENTRY: 2016

ENTRY MONTH AND YEAR NEWS: 11/11/2016
PAPER :

CONTACT INFORMATION (IN INDIA)

A.CONTACT person(s): SANAGAPATI MURALI KRISHNA

B.ADRESS : HONO: 5-5-25,MUSTHAFANAGAR,KHAMMAM,TELANGANA

PHONE

:8919710365, 8500515365,7382990365

e-mail: official.infotmedia@gmail.com

## GRIEVE NICE MECHANISM

A).GREEVENCE REDRESSAL OFFICER: S. MURALI KRISHNA

B)NAME OF THE SELF REGULETiNG BODY: T MEDIA

C).PERTICULERS OF

NEWS EDITOR (S): SANAGAPATI MURALIKRISHNA. S.murali krishna herby declsre That the PERTICULERS given above are true to the best knowledge and belif.

DATE :
PLACE :

S/D-
SMURALI krishna
PUBLiSHER